తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
24 మే 2024
సంపుటి : 01
సంచిక : 356
పేజీలు : 8
వెల రూ.5.00


Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు తుస్

- మహిళలకు బస్సు ప్రయాణంకూడా అనుమానమే
- ఉద్యోగుల నాలుగు డిఎలపై మాట్లాడడం లేదు
- ఎమ్మెల్సీగా రాకేశ్ రెడ్డిని గెలిపిస్తే మండలిలో కొట్లాడుతాం
- హన్మకొండ సన్నాహక సభలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**తరంగాలు-హనుమకొండ,**

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో ఒకే ఒక హామీ మాత్రమే అమలైందని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ కూడా తుస్సేనని ఎద్దేవా చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హన్మకొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పట్ట భద్రుల ఉప ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు నాలుగు డీఏలు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. అందుకోసం అసెంబ్లీ, కౌన్సిల్‌లో భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా కలిసి పోరాడతాం. అందుకు ఎమ్మెల్సీగా రాకేశ్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. నారాయణఖేడ్‌లో ఉపాధ్యాయులపై లాఠీఛార్జి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వారి -మిగతా 2 లో





## భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్

- ముస్లిం ఓటు బ్యాంక్ కోసం ఇండియా కూటమి తహతహ
- దళితులు, గిరిజనలు రిజర్వేషన్లు యధాతథం
- నా ప్రాణం ఉన్నంత వరకు వాటిని ఎవరూ లాగేసుకోలేరు
- హర్యానా ప్రచారంలో ప్రధాని మోడీ ఉద్వేగ ప్రసంగం

**తరంగాలు-చండీఘడ్,**

భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ముస్లిం ఓటు బ్యాంక్ కోసం ఇండియా కూటమి తహతహ లాడుతోందన్నారు. అయితే దళితులు, గిరిజనలు రిజర్వేషన్లు యధాతథంగా ఉంటాయని, తన ప్రాణం ఉన్నంత వరకు వాటిని ఎవరూ లాగేసుకోలేరని అన్నారు. హర్యానా ప్రచారంలో ప్రధాని మోడీ ఉద్వేగ ప్రసంగం చేశారు. తాను జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని ప్రధాని మోడీ అన్నారు. రాజ్యాంగం కల్పించిన వారి హక్కులపై దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. హర్యానాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ రిజర్వేషన్లపై సంచలన వ్యాఖ్యలు -మిగతా 2 లో



## జూన్ 5 తరవాత భారాసా దుకాణం బంద్

- కార్యకర్తలే పార్టీ నేతలపై తిరగబడతారు
- రాష్ట్ర సంపదను దోచుకుని చిప్పచేతికి ఇచ్చారు
- కవితపై 8వేల పేజీల చార్జిషీట్‌కు సమాధానం చెప్పండి
- కెటిఆర్ నోరు అదుపులో పెటుకోకుంటే ఖబర్దార్
- మంత్రి కోమటిరెడ్డి ఘాటు విమర్శలు

**తరంగాలు-హైదరాబాద్,**

ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే జూన్ 5 తర్వాత భారాస దుకాణం మూతపడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం భారాస నేతలను ఆ పార్టీ కార్యకర్తలే వెంటపడి కొడతారన్నారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సంపదనంతా దోచుకున్నది చాలక కేసీఆర్ కుటుంబం దిల్లీకి వెళ్లింది. అవినీతి చేయకుండానే భారాస ఎమ్మెల్సీ కవితపై 8 వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పుల ఖజానా మాత్రమే ఇచ్చారని మండిపడ్డారు. ఇకపోతే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. -మిగతా 2 లో


## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో భారీ ఎన్‌కౌంటర్



- ఏడుకు చేరిన మృతుల సంఖ్య
- భారీగా ఆయుధాలు స్వాధీనం

**తరంగాలు-హైదరాబాద్,**

ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి కాల్పులతో దద్దరిల్లాయి. మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా, నారాయణపూర్ జిల్లా సరిహద్ద ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో -మిగతా 2 లో




# అడ్డంగా దొరికిన నటి హేమ



- బ్లడ్ శాంపిల్స్‌లో డ్రగ్స్ నమూనాల గుర్తింపు
- నమూనాలా ఆధారంగా చర్య తీసుకునే ఛాన్స్

**తరంగాలు-బెంగళూరు,**

బెంగుళూరు శివార్లలో జరిగిన రేవ్ పార్టీలో రోజు రోజుకీ కొన్ని సంచలన విషయాలు బయటపడుతున్నాయి. రేవ్ పార్టీలో పాల్గొన్న నటి హేమ బ్లడ్లోఓ డ్రగ్స్ నమూనాలు ఉన్నట్లు గుర్తించారు. రేవ్ పార్టీలో పాల్గొన్నా వారందరి రక్త నమూనాలు సేకరించిన బెంగుళూరు పోలీసులు పరీక్షకి పంపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అందులో టాలీవుడ్ నటి హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ ఉన్నట్లు నార్కొటిక్ టీమ్ పేర్కొంది. ఇప్పుడు ఈ విషయంతో ే -మిగతా 2 లో



## రోడ్ల గుంతలపై మహిళ వినూత్న నిరసన

హైదరాబాద్,

హైదరాబాద్ నగరానికి చెందిన ఓ మహిళ వినూత్న నిరసన తెలిపారు. హైదరాబాద్ రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయని, వరద నీరు దాంట్లోనే ఉండిపోవడంతో అటు వాహనదారులకు, ఇటు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె నడిరోడ్డుపై వరద నీటిలోనే కూర్చొని వినూత్నంగా నిరసన తెలిపారు. నాగోల్ - బండ్లగూడ రహదారిలోని ఆనంద్ నగర్ వద్ద రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని ఆమె పేర్కొన్నారు. వర్షపు నీరు గుంతల్లోనే ఉండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. కొత్త రోడ్డు వేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆమెకు ట్రాఫిక్ పోలీసులు నచ్చజెప్పినా కూడా అలానే వరద

-మిగతా 2 లో

# బుద్ధుని సందేశం ఎప్పిటికీ అవసరం

- బుద్ధపూర్ణిమ సందర్భంగా సిఎం రేవంత్ సందేశం

**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణలో బౌద్ధ భిక్షులకు తగిన గౌరవం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజ్యం, అధికారం ఉండి వాటిని కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారన్నారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉందని ఉద్ఘాటించారు. సికింద్రాబాద్‌లోని మహా బుద్ధ విహార్‌ని గురువారం -మిగతా 2 లో



## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

ఏడుగురు నక్సలైట్లు మరణించారు. భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంద్రావతి ఏరియా కమిటీ, నారాయణపూర్, దంతెవాడ, బస్తర్ జిల్లాలకు చెందిన డీఆర్జీ, బస్తర్గ్ ÷టైర్స్‌తో పాటు ఎస్టీఎఫ్ బృందాలపై కాల్పులు జరగడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. ఇప్పటికే ఏడుగురు నక్సల్స్ మరణించగా, 12 మంది నక్సలైట్లు గాయపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది. నారాయణపూర్ బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో ఎ÷-లాటూన్ నంబర్ 16, ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన నక్సలైట్లు సంచరిస్తున్నారనే సమాచారంతో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలోనే ఇరు వర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 100కు పైగా నక్సలైట్లు ఎన్‌కౌంటర్లలో మరణించారు. రెండు వారాల క్రితం బీజాపూర్ పిడియా గ్రామ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు. అంతకుముందు ఏప్రిల్ 16న కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏకంగా 29 మంది నక్సలైట్లు మరణించారు.

## బుద్ధుని సందేశం ఎప్పటికీ అవసరం

-మిగతా 2 లో

సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని తెలిపారు. ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థం ఉందని ఈ సూక్తిలో నుంచి ఎంతో స్ఫూర్తిని పొందారని చెప్పారు. ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని స్పష్టం చేశారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఒక పాఠశాలను నిర్వహించాలని తాను కోరుతున్నానని చెప్పారు. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయని అన్నారు. సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందన్నారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమన్నారు. బుద్ధుడి సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి చేరవేయడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం మీది... అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## రోడ్ల గుంతలపై మహిళ వినూత్న నిరసన

-మిగతా 2 లో

నీటిలో కూర్చుండి పోయారు. రోడ్డు వేస్తామని జీహెచ్ఎంసీ అధికారుల నుంచి స్పష్టమైన హామీ ఇస్తేనే నిరసన విరమిస్తానని ఆమె భీష్మించారు.

## ఎన్నికలపై ఉన్న ధ్యాస ధాన్యం కొనుగోళ్లపై ఏదీ

**-ధాన్యం సేకరణ నత్తనడకన సాగడం దారుణం**
**-బీబీనగర్‌లో ఐకెపి కేంద్రాలు పరిశీలించిన కిషన్ రెడ్డి**

తరంగాలు-భువనగిరి,



సీఎం రేవంత్‌రెడ్డికి రైతులకంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఐకేపీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని, 45 రోజులుగా ధాన్యం వస్తున్నా.. కొనుగోలు పక్రియ వేగంగా జరగడం లేదని ఆరోపించారు. భువనగిరి నియోజకవర్గం బీబీనగర్ మండలంలోని రాఘవపూర్, రుద్రవెల్లి గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను కేంద్రమంత్రి గురువారం సందర్శించారు. కొనుగోళ్ల తీరుతోపాటు పీఏసీఎస్ కేంద్రంలో ధాన్యం కుప్పలను పరిశీలించారు. కొనుగోలు ఆలస్యం కావడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ పక్రియ నత్తనడకన సాగుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గతంలో ఈ విషయంలో భారాస మోసం చేసింది. అదే దారిలో హస్తం పార్టీ నడుస్తోంది. రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరి' అన్నారు. దొడ్డు వడ్లు సాగు చేస్తే బోనస్ ఇవ్వబోమని ఇప్పుడు రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? అన్నదాతలకు రుణమాఫీ లేదు.. బోనస్ లేదు. కాంగ్రెస్ సర్కారు తీరుతో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. దేవుడి మీద ఒట్టు పెడితే వ్యవసాయదారులకు న్యాయం జరగదు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రతి గింజ కొనడానికి సిద్ధంగా ఉంది' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుల్లో వ్యతిరేకతను మూటగట్టుకునేందుకు భారాసకు పదేళ్లు పడితే... కాంగ్రెస్‌కు 5 నెలలే పట్టింది. దొడ్డు వడ్ల రైతులకు అన్యాయం చేస్తే భాజపా సహించదు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలి. రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి. బ్యాంకర్లు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదు. కానీ, ఆ పార్టీ నేతలు దిల్లీకి సూట్‌కేస్‌లు మోసుకెళ్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే గద్దె దిగాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డి వెంట భాజపా జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, భాజాపా ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కిసాన్ మోర్చా నాయకులు గోలీ మధుసూదన్ రెడ్డి, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పడమటి జగన్మోహన్ రెడ్డి, ఎన్నం శివకుమార్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు తుస్

(మొదటి తరువాయి)

దెబ్బతీసింది. నిరుద్యోగ భృతి హామీపై నిలదీస్తే.. అలా చెప్పలేదని అసెంబ్లీలో భట్టి విక్రమార్క అంటున్నారు. కరెంటు బిల్లులు, భూముల రిజిస్ట్రేషన్ ఫీజులు పెంచడానికి సిద్ధమవుతున్నారు. ఒక వైపు సంక్షేమానికి కోతలు.. మరో వైపు వాతలా? అన్ని వర్గాలను మోసం చేయడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయింది. అందుకే పట్టభద్రుల ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబితే కాంగ్రెస్ దారికొస్తుందని హరీశ్‌రావు అన్నారు. పట్ట భద్రుల సీట్ బీఆర్ఎస్ సొంతం చేసుకుంటుందని హరీష్ రావు అన్నారు. రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ప్రచారం చేయాలి. ఎమ్మెల్యే స్థానంలో ఎమ్మెల్సీ గెలిపించాలి. కాంగ్రెస్ పాలనలోఉచిత బస్సు పథకం తప్ప అన్నీ తుస్. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. రైతాంగాన్ని నిలువునా మోసం చేసింది. ఇందిరమ్మ ఇల్లు, పింఛన్, అమలు చేసుడు విస్మరించింది. విద్యార్థి, నిరుద్యోగుల, ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటు తో




బుద్ధి చెప్పాలి. ఉపాధ్యాయులపై నారాయణ ఖేడ్ లో లాఠీ ఛార్జి చేయడం సిగ్గు చేటు. వడ్లకు బోనస్ ఎగ్గొట్టిన కాంగ్రెస్ రైతు బిడ్డలు బుద్ధి చెప్పండి. సంక్షేమ పథకాలలో కోతలు, ధరలు పెంచి వాత పెడుతున్న రేవంత్ కు విద్యా వంతులు బుద్ధి చెప్పాలని ఆయన వ్యాఖ్యానించారు. తీన్మార్ మల్లన్న గొంతు ఎందుకు మూగబోయింది. ప్రశ్నించే గొంతు రాకేష్ రెడ్డికి పట్టభద్రులు ఓటు వేయాలి. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచిన బీజేపీ కి వాత పెట్టాలి. తెలంగాణ వాణి వినిపించాలంటే బీఆర్ఎస్ ను బలపర్చాలి. తెలంగాణ ఉద్యమ కార్లపై తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ కు పట్ట భద్రులు ఓటు వేయొద్దు. హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చాలని కుట్రలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వంకు గుణపాఠం చెప్పాలని అన్నారు. తెలంగాణ నీళ్లు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు తరలించాలని బీజేపీ కుట్రలకు కాంగ్రెస్ వత్తాసు పలుకుతోంది. 2వేల పడకల ఆసుపత్రి చివరి దశకు వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలంగాణ చిహ్నం ను తొలగించాలని కుట్రలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో పంటలు కొనేటోళ్ళు లేరు, కరెంట్ సరఫరాలో విఫలమయ్యారు. కాంగ్రెస్ అబద్ధాలు, మోసాలను ప్రశ్నించడం రాకేష్ రెడ్డికి సాధ్యమని హరీష్ రావు పేర్కొన్నారు.

# అడ్డంగా దొరికిన నటి హేమ

(మొదటి తరువాయి)

ంవ్‌పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని హేమ చెప్పిన మాటలు అన్ని అబద్దాలే అని తేలిపోయింది. ఈ రేవ్ పార్టీ తరువాత హేమ తాను అక్కడ లేనట్టుగా చిత్రీకరించడానికి బిర్యానీ ఎలా చేస్తారు లాంటి మామూలు వీడియోలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చాలా ప్రయత్నాలు చేసింది. కానీ ఇప్పుడు ఆమె రక్త నమూనాలో మాదకద్రవ్యాలు తీసుకున్నట్టుగా రూఢీ కావటంతో ఇక ఆమె ఎన్ని చెప్పినా, ఆమె ఆ పార్టీలో వుంది, మాదకద్రవ్యాలు సేవించింది అనే విషయం స్పష్టం అయింది. 'సన్ సెట్ టు సన్ రైజ్ విక్టరీ' పేరుతో బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీ జీఆర్ ఫామ్ హౌస్‌లో గత ఆదివారం రేవ్‌పార్టీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ రేవ్‌పార్టీలో పాల్గొన్న 103 మంది రక్త నమూనాలను ఇటీవల బెంగళూరు నార్కొటిక్ టీమ్ సేకరించింది. 103 మందిలో మొత్తం 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు



తేలింది. 59 మంది పురుషుల, 27 మంది మహిళల రక్త నమూనాలు పాజిటివ్ అని తేలింది. నటి హేమ కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. రక్త నమూనాలు పాజిటివ్‌గా తేలిన వారందరికీ సీసీబీ సమన్లు జారీ చేయనుంది. అదే రేవ్‌పార్టీ జరిగిన ఫామ్‌హౌస్‌లోనే నటి హేమ ఉందని, ఆమె వీడియో అక్కడే రికార్డ్ చేసిందని బెంగళూరు పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. తాను రేవ్‌పార్టీలో పాల్గొనలేదని, ఆ సమయంలో హైదరాబాద్‌లోనే ఉన్నానని హేమ అప్పట్లో ఓ వీడియో విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే రేవ్‌పార్టీకి తాను వెళ్లలేదంటూ రిలీజ్ చేసిన వీడియోలో ఆమె ఏ డ్రస్‌తో ఉన్నారో, బెంగళూరు పోలీసులు విడుదల చేసి ఫొటోలోనూ అదే డ్రస్‌లో ఉన్నారు. దాంతో హేమ చెప్పేది అబద్ధం అని అప్పుడే స్పష్టం అయింది. అయినా కూడా హేమ తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ మరో వీడియో వదిలారు. చివరకు బ్లడ్ శాంపిల్స్ పాజిటివ్‌గా రావడంతో ఆమె బండారం బయటపడింది.డ్రగ్స్ టెస్ట్‌లో హేమకి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. హేమతో పాటు డ్రగ్స్ టెస్ట్‌లో మొత్తం 86 మందికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు ప్రకటించారు. హేమను బాధితురాలుగా పరిగణించే అవకాశముంది.

# భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

చేశారు. కాంగ్రెస్, ఇండియా కూటమి నాయకులు దేశం కన్నా వారి ఓటుబ్యాంకు ముఖ్యమని, ఈ వ్యక్తులు తమ ఓటు బ్యాంకు కోసం దేశాన్ని విభజించారని, వారు ఇండియాను విభజించి రెండు ముస్లిం దేశాలను సృష్టించారని అన్నారు. కలకత్తా హైకోర్టు 2010 తర్వాత జారీ అయిన ఓబీసీ సర్టిఫికేట్లను రద్దు చేసింది. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మోడీ విరుచుకుపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో వారు రాత్రికి రాత్రే ముస్లింలకు, చొరబాటుదారులకు ఓబీసీ సర్టిఫికేట్లు జారీ చేశారు. గత 10-12 ఏళ్లలో ముస్లింలకు జారీ చేసిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను హైకోర్టు రద్దు చేసింది. కలకత్తా హైకోర్టు నిర్ణయాన్ని సీఎం మమతా బెనర్జీ అంగీకరించడం లేదని, వారు




ఓబీసీ రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇది ఇండియా కూటమి మనస్తత్వం అని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, టీఎంసీ, ఇతర ఇండియా కూటమికి చెందిన పార్టీలు వారి ఓటు బ్యాంకుకు మద్దతు ఇస్తున్నాయని, అయితే మోడీ జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని మీకు భరోసా ఇస్తున్నానని మోడీ అన్నారు. ఇది రాజకీయ ప్రసంగం కాదని, అణగారిన వారి హక్కులకు తాను ఇచ్చే హామీ అని అన్నారు. 2010 తర్వాత పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను కలకత్తా హైకోర్టు బుధవారం రద్దు చేసింది. 1993 చట్టం ప్రకారం క్షఃఅల కొత్త జాబితాను సిద్ధం చేయాలని పశ్చిమ బెంగాల్ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను కోర్టు ఆదేశించింది. దాదాపుగా 5 లక్షల ఓబీసీ సర్టిఫికేట్లు రద్దయ్యాయి. 2010 తర్వాత ఓబీసీ కోటా కింద ఉద్యోగాల్లో ఉన్నవారు, వాటిని పొందే పక్రియలో ఉన్న వారు కోటా నుంచి మినహాయింపబడరు. వారి ఉద్యోగాలపై ఎలాంటి ప్రభావం ఉండదు. కలకత్తా హైకోర్టు తీర్పు తర్వాత, ఈ తీర్పును అంగీకరించ బోమని సీఎం మమతా బెనర్జీ అన్నారు.

# జూన్ 5 తరవాత భారాసా దుకాణం బంద్

(మొదటి తరువాయి)

నోరు అదుపులో పెట్టుకోవాలంటూ కేటీఆర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరోసారి తమ ముఖ్యమంత్రి రేవంత్‌ని తిడితే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. కేటీఆర్ బచ్చా అని.. తండ్రి పేరు చెప్పుకుని మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. కానీ, రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా గెలిచి లీడర్ అయ్యారని పేర్కొన్నారు. రేవంత్ వయసులో పోలిస్తే కేటీఆర్ చిన్న పిల్లాడు అని వ్యాఖ్యానించారు. సిరిసిల్లలో కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టి కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల రిజల్ట్స్ తరువాత బీఆర్ఎస్ భూస్థాపితం అవడం ఖాయం అని అన్నారు. మేడిగడ్డ మాదిరిగానే బీఆర్ఎస్ పార్టీ కూలిపోవడం ఖాయం అన్నారు. కేసీఆర్ కూతురు కవిత చేసిన పనికి రాష్ట్రం పరువు పోతోందని వ్యాఖ్యానించారు. 5వ తేదీ నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలే కేటీఆర్, హరీష్ రావునితరిమి కొడుతారని అన్నారు. నందినగర్ నుండి కారులో న్యూట్రల్‌లో వెళ్లినా అసెంబ్లీకి చేరుకోవచ్చునని.. కట్టే పట్టుకొని అసెంబ్లీకి రాలేదు కానీ, బీజేపీ కోసం కెసిఆర్ బస్సులో తిరిగారని కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. అసలు తెలంగాణ కోసం కొట్లాడింది తామేనని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి రెండు మూడు స్థానాల్లో డిపాజిట్ వస్తుందని.. అన్ని స్థానాల్లో ఓడిపోతుందని మంత్రి కోమటిరెడ్డి జోస్యం చెప్పారు. 12 రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ లేకుండా పోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి లీడర్, క్యాడర్ లేకుండా పోతారని అన్నారు. 5వ తేది తర్వాత తెలంగాణ భవన్‌కి తాళం వేసుకోవాల్సి వస్తుందన్నారు. కవితకు బెయిల్ రావట్లేదని కేటీఆర్ పూర్తిగా ఫ్రస్టేషన్‌లోకి వెళ్లారని.. అందుకే ఇష్టారీతిన తమ ప్రభుత్వంపై కారుకూతలు కూస్తున్నారంటూ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నందుకు మా రేవంత్‌ని తిడుతున్నావా? 500 రూపాయలకు సిలిండర్, ఉచిత విద్యుత్ ఇవ్వడమే మేం చేస్తున్న పాపమా? హాస్టల్స్, పేదవారికి ఇచ్చే ఉచిత బియ్యం పూర్తిగా సన్నబియ్యం ఇద్దామనుకోవడం తప్పా? మేం ఇచ్చిన నోటిఫికేషన్ కాంగ్రెస్ క్లెయిమ్ చేసుకుంటుంది అంటున్నావ్. మరి మీరే ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. మా ముందు చూపుతోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది. కేసీఆర్ చేసిన పనికి మూడు డ్యాములు కొట్టుకొని పోయే ప్రమాదం ఉందని నిపుణులు చెప్తున్నారు. కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలు వృధా చేశారు. వైన్ షాపుల పేరు మీద కేసీఆర్ నాన్ రిఫండబుల్ పైసలు గుంజిండు. ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్నాం. మల్లన్నపై కేసులు ఉన్నాయని అంటున్నావ్..

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా...

### -డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

కాశిబుగ్గలోని న్యాయవాది కందుకూరి సృజన అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబాన్ని జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటానని కి.శే. సృజన తమ్ముడికి ఆరోగ్యం బాలేదని వారి తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు. రామకృష్ణ ఈ కార్యక్రమం అయిపోయిన వెంటనే వారిని రామకృష్ణ హాస్పిటల్ కి తీసుకురమ్మని చెప్పారు మన హాస్పిటల్ లో మీకు ఫ్రీగా ట్రీట్మెంట్ చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాదుల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అండగా ఉంటానని రామకృష్ణ తెలిపారు .ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ ఎం వి లాజరెస్, హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఈరా మహేందర్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి.





### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**తరంగాలు /మహబూబాబాద్**

వచ్చే నెల 3వ తేది నుండి 13 వ తేది వరకు జరగనున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి పదో తరగతి సప్లిమెంటరీ, ఓపెన్ స్కూల్ టెన్త్, పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3వ తేది నుంచి 13 వ తేది వరకు ప్రతిరోజూ ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించే పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 591 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు రెండు కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటికి చీఫ్ సూపరింటెండెంట్లను నియమించామన్నారు. పదవ తరగతి ప్రధానపరీక్షలు మాదిరిగానే సప్లిమెంటరీ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నిరంతరాయంగా విద్యుత్, తాగునీరు, రవాణా వంటి మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేయాలని స్పష్టం చేశారు. పది సప్లిమెంటరీ పరీక్షలు, ఓపెన్ స్కూల్ పది పరీక్షలు సజావుగా జరిగేలా ఆయా అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు . ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జిల్లా విద్యాశాఖాధికారి రామారావు, ఎన్పిడిసిఎల్ ఎస్.ఈ నరేష్, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కలావతి బాయి, మహబూబాబాద్, తొర్రూరు మునిసిపల్ కమిషనర్లు రవీందర్, నరేష్, ఆర్టీసి డిపో మేనేజర్ శివప్రసాద్, కలెక్టరేట్ పరీక్షల విభాగం పర్యవేక్షకులు భద్రకాళీ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి





### -ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి
### -మీకు సేవ చేసే అవకాశం కల్పించండి...
### -తీన్మార్ మల్లన్న...
### -పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



**తరంగాలు/తొర్రూరు:**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని రామ ఉపేందర్ గార్డెన్ వేదికగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో వరంగల్,ఖమ్మం, నల్లగొండ,పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.గత పది సంవత్సరాల నుండి యువత కోసం మహిళల కోసం అన్ని వర్గాల వారి కోసం న్యాయం జరగాలని ముందు వరుసలో నిలిచారని చెప్పారు. గత ప్రభుత్వం చేసే అరాచకాలపై అలుపెరగని పోరాటం చేశాడని, ప్రజా సమస్యల కోసం పాటుపడ్డారన్నారు. ఎటువంటి అధికారం లేనప్పుడే అనేక సమస్యలకు మార్గం చూపినోడికి అధికారం తోడైతే ఎలా ఉంటుందో ఊహించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ ఉప ఎన్నిక బి ఆర్ ఎస్ వైఫల్యంతో వచ్చిందని పట్టబద్రులంతా తీన్మార్ మల్లన్న గెలిపించి చట్టసభకు పంపాలని కోరారు.

**తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..**

ంపాలకుర్తి గడ్డ పోరాటాలకు అడ్డా.. అని ఇక్కడి ప్రజలు చాలా తెలివైన వారని కొనియాడారు. నియోజకవర్గంలో నిరుద్యోగాన్ని తగ్గించడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబం రాష్ట్రానికే ఆదర్శనీయం అన్నారు.కొద్ది రోజులుగా నాపై వస్తున్న విమర్శలు తీన్మార్ మల్లన్న పలాని వాని దగ్గర డబ్బులు వసూలు చేసిండు, బ్లాక్మెయిల్ చేసిండు,అని బూటకపు మాటలు



చెప్పేవారు,అది నిరూపిస్తే తాను ఎన్నికల నుండి తప్పుకుంటా అని ఎన్నికల ముందు చేసిన చాలెంజ్ విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తుందని ప్రజలలో నమ్మకం ఉందన్నారు. నాకు ఎటువంటి అధికారం పదవులు లేనప్పుడే అనేక సమస్యలకు పరిష్కారం చూపించిన వాడిని , అలాంటి నాకు అధికారం తోడైతే ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓటు ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నకే వేసి గెలిపించాలని చట్టసభలకు పంపించి మీకు సేవ చేసే అవకాశం కల్పించాలని నియోజకవర్గ పట్టబద్రులను కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పట్టబద్రులు ,జిల్లా నాయకులు ,మండల నాయకులు, వివిధ విద్యార్థి యూనియన్ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ ఫైల్స్ నెలాఖరులోగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ధరణి ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ధరణి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల ధరణి పెండింగ్ దరఖాస్తుల సమీక్ష చేశారు. మండలాలకి సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్ ల గురించి తహశీల్దార్లను ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని, ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలో టీఎం33, మ్యూటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణి లో 176 దరఖాస్తులు, 10 రిజిస్ట్రేషన్ స్లాట్ లు, ఖమ్మం అర్బన్ మండలంలో ధరణికి సంబంధించి 171, రిజిస్ట్రేషన్ స్లాట్ లు 10 పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో పరిష్కారానికి సిద్ధంగా ఉన్న 42, ఖమ్మం అర్బన్ మండలంలో 30 పిఓబీ దరఖాస్తుల ఫైళ్లను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతిముఖ్య గా భావించి, నెలాఖరు లోగా పూర్తిచేయాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల తహసీల్దార్లు పి. రాంప్రసాద్, సిహెచ్. స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నాయకుడి దారుణ హత్య..

**తరంగాలు-వనపర్తి**



వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి (45) దారుణహత్యకు గురయ్యారు. కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో గత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తల నరికి చంపేశారు. మృతుడు శ్రీధర్‌రెడ్డి కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డికి ముఖ్య అనుచరుడు. హత్యపై హర్షవర్ధన్ రెడ్డి స్పందించారు. రాజకీయ కక్ష్యతోనే శ్రీధర్‌రెడ్డిని హత్య చేశారని ఆయన ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల బీఆర్ఎస్ మద్దతుదారులపై వరుసగా దాడులు జరుగుతున్నాయని హర్షవర్ధన్‌రెడ్డి చెప్పారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కాగా ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి : కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి

**తరంగాలు-వరంగల్**

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి 1 ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వరంగల్ లోని ఎస్ ర్ యూనివర్సిటీ లో ప్రచారం నిర్వహించిన కామారెడ్డి ఎంఎల్ఏ వెంకట రమణ రెడ్డి మరియు బిజెపి నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి



భరత్ ప్రసాద్ ఎన్నికలు ఎక్కడైనా రాష్ట్ర నలుమూలల ప్రచారంలో పాల్గొని , చదువుకున్న యువత మేధావులు విజ్ఞానులు దేశం కోసం ధర్మం కోసం గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలిని కోరారు . బిజెపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 308వ రోజు అన్నదానం ...

## -యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ...



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం , హనుమకొండ జిల్లాకు చెందిన కీ.శే తూముగంటి వీరచందర్ రావు 23వ వర్ధంతి సందర్భంగా వీరి ద్వితీయ పుత్రుడు - కోడలు తూముగంటి అమర్ నాథ్ - హరిత సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 308వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూముగంటి అమర్ నాథ్ - హరిత , అక్షయ్ చందర్ అభినయమణి , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం నల్లగుట్ట నరసింహస్వామి వారి జయంతి ఉత్సవాలు



**తరంగాలు....కుత్బుల్లాపూర్**
ఈ రోజు గాజులరామారం నల్లగుట్ట నరసింహస్వామి వారి జయంతి సందర్బంగా రెండవ రోజు అభిషేకం,కల్యాణ మహొత్సవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభిపూర్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి,పుప్పాల భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు కస్తూరి బాలరాజ్,కమలాకర్,నాగిళ్ళ శ్రీనివాస్, పరుష శ్రీనివాస్ యాదవ్, అజయ్ ప్రసాద్ గుప్తా పోలీసు గోవింద్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి సుంకరి శివ ముదిరాజ్, ముత్యపగా రఘు, ముసఖాన్ చిన్న చౌదరి, ఆంజనేయులు విజయ్ కుమార్, నాయకులు ఆలయ కమిటీ సభ్యులు ఇంద్ర సేనగుప్తా, యాదగిరి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎండబెట్ల లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం



**తరంగాలు-నాగర్ కర్నూల్**
నాగర్ కర్నూల్ మండలం ఎండబెట్ల గ్రామంలో గల పురాతన లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి నరసింహా స్వామి జయంతి పురస్కరించుకుని స్వామి వారి కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశిష్టత కలిగిన దేవాలయం కావడం తో చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రాలు,భక్తుల భజనలతో ఆలయ ప్రాంగమంతా కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చెవ్వా పద్మావతి, చెవ్వా భాస్కర్,చెవ్వా రమేష్, బీజేపీ జిల్లా నాయకులు చెవ్వా ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం ఉన్న బ్యాగు అప్పగింత



**తరంగాలు-కల్వకుర్తి**
కొత్తకోటకు చెందిన ఫాతిమా అనే ప్రయాణికురాలు బుధవారం కల్వకుర్తి డిపోకు చెందిన బస్సును జడ్చర్లలో ఎక్కి బంగారం ఉన్న బ్యాగును మర్చిపోయి వెళ్ళింది. అనంతరం కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిని సంప్రదించగా డ్రైవర్ కృష్ణ నాయక్, కండక్టర్ ఫర్జానా, ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు సుందర్ ఆధ్వర్యంలో పాతిమాకు ఆ బ్యాగును అప్పగించారు.డ్రైవర్ను కండక్టర్ను డిపో మేనేజర్ సన్మానించారు.

# ఏఐటీయూసీ సమ్మెకు మద్దతుగా

-మహబూబాబాద్ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు
- జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి కి వినతి పత్రం అందజేసిన
-రాష్ట్ర ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎల్ కరుణాకర్



**తరంగాలు /మహబూబాబాద్**
మహబూబాబాద్ జిల్లా మెడికల్ విభాగంలో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెండు నెలల జీతం రాని కారణంగా మహబూబాబాద్ జిల్లా నుండి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ శుక్రవారం హైదరాబాద్ కోటి, సుల్తానాబాద్ హెల్త్ ఆఫ్ డైరెక్టర్ నందు జరిగే ఏఐటీయూసీ సమ్మెకు మద్దతు తెలుపుతూ మహబూబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి కి వినతి పత్రం అందించడం జరిగింది. నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ లో 78 క్యాడర్లలో పనిచేస్తున్న 17,514 మంది ఉద్యోగులు కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ విధానంలో గత అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగులు నిత్యం కిందిస్థాయి ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ అనేక ప్రాంతాల నుండి విధులకు హాజరవుతుంటారు. కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ పేద, మధ్యతరగతి కి చెందినవారై ఉంటారు. ప్రతినెల 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడిచే పరిస్థితి ఉండదు. గత కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు సక్రమంగా వచ్చే బిల్లు, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎందుకు ఎన్ హెచ్ ఎం లకు బడ్జెట్ కేటాయింపులు జాప్యం జరుగుతున్నది. ఈ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల్లో ఇంత ఇబ్బందికర వాతావరణ ఏర్పడింది. గత మార్చి, ఏప్రిల్ మరియు మే మూడు నెలల వేతనాలు అందకపోవడంలో కార్మికుల పరిస్థితి దయానంగా మారింది. ఇంటికి రాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఈ విషయంలో అనేక సందర్భాలలో జిల్లాస్థాయి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ నేటి వరకు కూడా జీతాలు అందలేదు. ఈరోజు అనగా మే 23 నెలలో ఒకటవ తేదీన అందాల్సిన జీతాలు ఈరోజు దాకా అందకుంటే మా పరిస్థితి ఏంటి.....? కావున శుక్రవారం రోజు ఏఐటీయూసీ నిర్వహించే నిరసనకి మా మద్దతు ఉంటుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎల్ కరుణాకర్, తెలంగాణ ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుక్కుద్దీన్, కార్యవర్గ సభ్యులు సంజీవ్ నాయక్, రఘునాథ్ పాల్గొనడం జరిగింది.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మద్దతుగా విస్తృత ప్రచారం





**తొర్రూరు/తరంగాలు....**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మద్దతుగా ఆయన సతీమణి లక్ష్మి ప్రేమేందర్ రెడ్డి తొర్రూరు పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈరోజు ఆమె తొర్రూరు పట్టణంలో అన్నారం రోడ్డు, హైస్కూల్లో,యతి రాజారావు పార్కు లో మార్నింగ్ వాకర్స్ ను కలిసి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మి ప్రేమేందర్ రెడ్డిమాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా నమ్మిన సిద్ధాంతం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి కొట్లాడే ప్రశ్నించే గొంతుకైనా గుజ్జుల ప్రియమణి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే మండలంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వాటి పరిష్కారానికి ఊతమిచ్చే అవకాశం ఉంటుంది అని తెలిపారు. ఊసరవెల్లిలా రంగులు మార్చినట్లు పూటకో పార్టీ మారే కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే తమ స్వార్థం కోసం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రభుత్వానికి బానిసలుగా మారుతారు తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితుడైన ప్రేమేందర్ రెడ్డి గెలిస్తే మోడీ సహకారంతో తెలంగాణ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది అని నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తారని పట్టబద్రులు మేధావులు ఉద్యోగ ఉపాధ్యాయులు విచక్షణతో ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి గార్లపాటి మంజులారెడ్డి,నూకల ఉషా రెడ్డి, బిజెపి పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పూసల శ్రీమాన్, తొర్రూరు పట్టణ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటీశ్వర్, జిల్లా మండల నాయకులు సాయిని ఝాన్సీ, బొచ్చు సురేష్,వడ్లకొండ రవి, పైండ్ల రాజేష్, గట్ల భరత్, కాగు నవీన్, జలగం రవి, గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ, సాయిని రవి, అమల, నగేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# ఎంజిఎం అభివృద్ధికి కృషి చేస్తాం...

-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...
డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...





**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ**
వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి,డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.గురువారం హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించిన అనంతరం వరంగల్ గాంధీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎం జి ఎం పేద ,బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యాలతో వస్తే వారిని ప్రభుత్వం పట్టించుకోలేదు . హాస్పిటల్ లో డాక్టర్స్ , నర్సులు, సిబ్బంది హాస్పిటల్ లో సరిపోక నాన్న ఇబ్బందులు పడుతున్న చలనం లేకుండా గత ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ మహా నగరం అభివృద్ధి అనే పదాన్ని నోచుకోలేదు .ఎంతసేపు గత ప్రభుత్వ నాయకులు వరంగల్ పేరు చెప్పి వారు సొమ్ము చేసుకున్నారు. ఎంజీఎం హాస్పిటల్లో కనీస వసతులు కూడా చూసిన పాపాన పోలేదు ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి ఎంజీఎం హాస్పిటల్ సందర్శించి అక్కడ ఉన్న డాక్టర్స్ తో మాట్లాడి ఏమేమి అవసరాలు ఉన్నాయో ఆ అవసరాల గురించి తెలుసుకొని ఎం జి ఎం హాస్పిటల్ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని చెప్పడం మా అందరికీ చాలా ఆనందంగా ఉంది . నేను ఒక డాక్టర్ గా హాస్పిటల్ అభివృద్ధిలో నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం నేను కూడా భాగస్వామిని అవుతానని రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సెల్ చైర్మన్ శ్రవణ్ ,జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీ ఎం.వి లాజరెస్ , హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఈర మహేందర్ , శ్రీనివాస్ ,రాజు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ నాయక్ నగర్ కాలనీలో కనకదుర్గమ్మ అమ్మవారి వార్షిక మహొత్సవం



**తరంగాలు-కుత్బుల్లాపూర్**
ఈరోజు మన ఎస్ ఆర్ నాయక్ నగర్ కాలనీలో కొండమీద వెలసియున్న కనకదుర్గమ్మ అమ్మవారి వార్షిక మహొత్సవం అత్యంత వైభవంగా జరిగింది గుడి ధర్మకర్త గౌరవనీయులు పెద్దలు శ్రీశ్రీ వరప్రసాద్ మన కాలనీ అధ్యక్షుడు గోగినేని శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మన కాలనీ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి మన కాలనీ మాజీ జనరల్ సెక్రటరీ రామస్వామి మన కాలనీ మాజీ అధ్యక్షుడు బొబ్బ ప్రసాద్ మన కాలనీ మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ గార్డెన్ శ్రీనివాస్, రామయ్య, కిరణ్ పాల్గొన్నారు

# ఆర్టీసీ కొత్త లోగోను విడుదల చేయలేదు

## -సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం అబద్ధం: సజ్జన్నార్



**తరంగాలు-హైదరాబాద్,**
తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు టీఎస్‌ఆర్టీసీ పేరును టీజీఎస్‌ఆర్టీసీగా మార్చింది. అయితే, టీజీఎస్‌ఆర్టీసీ లోగో ఇదేనంటూ సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతున్నది. ఈ క్రమంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. కొత్త లోగో విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. అధికారికంగా ఇప్పటివరకు కొత్త లోగోను సంస్థ విడుదల చేయలేదన్నారు. టీజీఎస్‌ఆర్టీసీ కొత్త లోగో అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న లోగో ఫేక్ అంటూ క్లారిటీ ఇచ్చారు. ఆ లోగోతో సంస్థకు ఎలాంటి సంబంధం లేదని.. కొత్త లోగోను సంస్థ రూపొందిస్తుందని ఆయన తెలిపారు. కొత్త లోగోను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ఇంకా ÷నైల్ చేయలేదన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు టీఎస్ ఆర్టీసీ పేరును టీజీఎస్‌ఆర్టీసీగా మారుస్తూ మంగళవారం ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు టీఎస్‌ఆర్టీసీ పేరును టీజీఎస్‌ఆర్టీసీగా మార్చామని సజ్జనార్ పేర్కొన్నారు. సలహాలు, సూచనలతో పాటు ఫిర్యాదులను కొత్త సోషల్ మీడియా ఖాతాలో ఇవ్వాలని సూచించారు.

# శ్రీధర్ రెడ్డి ముమ్మాటికీ రాజకీయ హత్యే

## -మండిపడ్డ మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**తరంగాలు-వనపర్తి,**
సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని.. బిఆర్ఎస్ నేత, నాగర్‌కర్నూలు ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మెచ్చరించారు. దాడులకు బెదిరేది లేదని.. మాఫియాలను రాజ్యాంగబద్ధంగా కుప్పకూల్చే దాకా నిద్రపోనివ్వం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. వనపర్తి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి గురువారం హత్యకు గురయ్యారు. హత్యాకాండపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. సీఎం, మంత్రి అండతో బీఆర్ఎస్ నాయకులపై పట్టపగలే దాడులు జరుగుతున్నాయని.. ప్రాణాలకు పెను ప్రమాదం పొంచి ఉందని డీజీపీకి ఫిర్యాదు చేసిన పది రోజుల్లోనే శ్రీధర్ రెడ్డి హత్యకు గురయ్యారని ఆయన అన్నారు. ఇది ముమ్మాటికి రాజకీయ హత్యేనని.. తెలంగాణలో ప్రతిపక్షమే ఉండకూడదని పక్కా ప్లాన్ ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం హత్యల సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదని.. ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. మంత్రి అండదండలతో యథేచ్ఛగా జరుగుతున్న దాడుల్లో అధికార పార్టీ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిని పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ప్రయోగించి జైల్లో పెట్టకపోవడంతోనే ఇలాంటి వరుస హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిందితులతో కుమ్మక్కైతున్న కొందరు స్థానిక పోలీసు అధికారులను, ఎంతటి వారైనా సరే, వారిపై డిపా÷-టం÷-మెంటల్ ఎంక్వైరీ చేసి తప్పకుండా శిక్షించడంతో పాటు బదిలీ చేయాలన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని.. కొల్లాపూర్, నాగర్ కర్నూల్ , అచ్చంపేట నియోజవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాల్లో వెంటనే కేంద్ర బలగాలు, స్పెషల్ పోలీసు బలగాలతో పికెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాణాలకు ముప్పున్న బీఆర్ఎస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు వెంటనే రక్షణ కల్పించాలన్నారు.
రాష్ట్రంలో అడుగంటిన శాంతిభద్రతలకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# బాండ్ పేపర్లు రాసిచ్చి..ఇంత దగానా


-వడ్లకు బోనస్ అడిగితే మొరుగుతున్నారంటారా
-జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన
-రైతులు హైదరాబాద్‌కు వచ్చి ధర్నా చేస్తారని ర హెచ్చరిక
-కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు



**తరంగాలు-జగిత్యాల**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట భారాస ఎమ్మెల్యే మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ధాన్యం విక్రయం కోసం నెలరోజులుగా పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పర్యటించిన ఆయన.. పూడురులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వం 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ప్రస్తుతం 37 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారు. రైతులంతా హైదరాబాద్‌కు వచ్చి ఉద్యమం చేస్తామంటున్నారని పేర్కొన్నారు. వడ్లకు బోనస్ ఏమైందని అడిగితే.. వ్యవసాయ మంత్రి కొందరు మొరుగుతున్నారంటూ రైతులను కుక్కలతో పోలుస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు బాండ్ పేపర్‌పై రాసిచ్చి.. వడ్లకు బోనస్ ఇస్తామని ఇవాళ సన్నాలకు మాత్రమే ఇస్తామని ఇవాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. ఆరోజు మీరు రాసిచ్చిన బాండ్ పేపర్‌పై సంతకాలు పెట్టారు కదా? మీరు సంతకాలు పెట్టి.. నమ్మబలికి బాండ్ పేపర్లు ఇచ్చి.. చేతుల్లో పట్టుకొని ఇవాళ వడ్లకు బోనస్ ఏమందంటే చేతులెత్తేస్తున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ జగిత్యాల జిల్లాలో రైతులతో, వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడితే జిల్లా పరిధిలో 2.97లక్షల ఎకరాల్లో యాసంగిలో వడ్ల పండితే.. 2.80లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లే ఉన్నయ్. మిగితా 17వేల ఎకరాల్లో సన్నాలు సాగు చేశారు. అవి కూడా ఇంటిమందం సన్నాలు తిండిగింజల కోసం సాగు చేశారు. దానికి మీరు బోనస్ ఇచ్చేది ఏందీ? లక్ష్మారెడ్డి అనే రైతుతో మాట్లాడితే మా జగిత్యాలలో జైశ్రీరామ్ అనే సన్నవడ్లకు బయట రూ.2800-రూ.3వేలు కొనుగోలు చేస్తున్నరు. గవర్నమెంట్ ఇచ్చేది ఏందీ? ప్రైవేటులోనే కొనుగోలు చేస్తున్నారు. అందువల్ల రూ.500 కోసం ప్రభుత్వానికి అమ్మనే అమ్మరు. ఇదంతా మోసం ఉన్నది అని రైతు లక్ష్మారెడ్డి చెబుతూ వాపోతున్నరు. వాస్తవానికి దొడ్డు రకమైతే 25-30 క్వింటాళ్లు పండుతయ్. సన్న రకాలైతే 10-15 క్వింటాళ్లు పండుతయ్. దాదాపు పది క్వింటాళ్ల వరకు దిగుబడి తక్కువ. రోగాలు, పెట్టుబడి, నెలరోజుల కాలం ఎక్కువ. మన ప్రాంతంలో రైతులు పండించేది రూపాయికి 90 పైసలు దొడ్డు రకమే ఎక్కువ. మరి సన్నాలకు బోనస్ ఇస్తామంటే.. రైతులను మోసం చేయడం, దగా చేయడం.. రైతులను గుండెలపై తన్నడం తప్ప ఇంకోటి లేదు' అన్నారు. ఈ రైతులే చెబుతున్నరు ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ మమ్మల్ని మోసం చేస్తున్నది. అంటే ఇవాళ రైతులను అవమానపరుస్తున్నారని అంటూ నిలదీశారు. రైతులందరూ ముక్తకంఠంతో చెబుతున్నరు. మేమందరం హైదరాబాద్‌కు వస్తాం. పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని చెబుతున్నరు. దీనిపై స్పందించాలని అన్నారు. మొన్న లోక్‌సభ ఎన్నికల సమయంలో డబ్బాలో ఓటుపడేదాక ఏమీ మాట్లాడలేదు. ఇప్పుడు సన్నాలకే బోనస్ ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రైతులను మోసం చేస్తున్నరు. మంత్రులు మేల్కొనాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే
వనపర్తిలో భారాస నేత శ్రీధర్ హత్య ఘటనను హరీశ్‌రావు ఈ సందర్భంగా ఖండించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే దాడులు పెరిగాయని ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోనే ఇద్దరు భారాస నేతలు హత్యకు గురయ్యారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టలేదని స్పష్టం చేశారు.

# మహిళా పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారం

-వీడియో తీసి పైశాచికానందం
-సోషల్ మీడియాలో ప్రత్యక్షం
-కామాంధుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



**తరంగాలు-హైదరాబాద్,**
కామంతో కళ్ళు మూసుకుపోయిన ఓ అధికారి బరితెగించాడు.. ఒళ్ళు మరిచి లైంగిక దాడికి పాల్పడ్డాడు. పైగా వీడియో రికార్డు చేసి, వేధింపులకు పాల్పడ్డాడు. ఈ అమానుష ఘటన బల్దియా పరిధిలోని గాజులరామారంలో వెలుగు చూసింది. సర్కిల్‌లో మున్సిపల్ శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కిషన్.. తన కింద పని చేసే ఓ పారిశుధ్య కార్మికురాలిపై కన్నేశాడు. తాను చెప్పినట్లు వినాలని ఆమెను బెదిరించాడు. అంతేకాదు విధి నిర్వహణలో ఇబ్బందులు పెట్టాడు. అధికారి వేధింపులు భరించలేక నరకయాతన అనుభవిస్తున్న కార్మికురాలు అతని చెరలో పడక తప్పలేదు. రోజు పనికి వచ్చిన ఆమెను ఓ గదిలోకి తీసుకెళ్లి లైంగికంగా వేధించాడు. అంతటితో ఆగకుండా ఈ తతంగమంతా తన ఫోన్‌లో రికార్డు చేసి.. అవి మళ్లీ మళ్లీ చూస్తూ నేత్రానందం పొందాడు. ఈ క్రమంలో కిషన్ లైంగిక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తోటి కార్మికుల ఫోన్‌లో కూడా వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. అవన్నీ చూసిన కార్మికులు ఏంటని ప్రశ్నించారు. దీంతో ఎవరికీ చెప్పొద్దంటూ ఒక్కొక్క కార్మికుడికి 10వేల చొప్పున దాదాపు 14 మందికి డబ్బులు ఇచ్చి కామాంధుడు కిషన్ వారి నోరు మూయించాడు

# యువత సన్మార్గంలో నడవాలి

-తల్లిదండ్రుల పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలి
-క్రికెట్ క్రీడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**త ర ం గా లు - పెద్దమందడి**
పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండలం సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి తల్లిదండ్రులు వెంకటమ్మ,సాయిరె డ్డి లా జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ఆయన గురువారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో క్షణక్షణం చాలా విలువైనదని యువకులు విలువైన సమయాన్ని బంగారు భవిష్యత్తు కోసం కేటాయించాలని, ఉన్నతమైన చదువులు, క్రీడల తోపాటు తల్లిదండ్రులను దైవంగా భావించి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని గెలిచినవారు ఓడినవారు ఎలాంటి బావోగ్వేదాలకు లోను కాకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఆయన అన్నారు. ముఖ్యంగా యువకులు చెడు మార్గాలకు ఆకర్షితులవ్వకుండా ఉన్నతమైన మార్గాలను ఎంచుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రఘు ప్రసాద్, ఖిల్లాగణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



**తరంగాలు-మహబూబాబాద్**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మేధావులు, గ్రాడ్యుయేట్లు మల్లన్నకు అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు. మల్లన్నను సోనియా, ఖర్గే ఎంపిక చేశారని.. తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడారు. పోరాటం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉందని నిరూపిద్దాం. అభ్యర్థి ఎవరైనా సరే పార్టీ ఆదేశాలను అమలు చేసే కార్యకర్తలు, నాయకులు ఉండటం కాంగ్రెస్ పార్టీ అదృష్టం. అధికార పార్టీ బెదిరింపులకు, కేసులకు భయపడకుండా ఒంటరి పోరాటం చేసిన వ్యక్తి మల్లన్న. మూడు జిల్లాల్లో ఉన్న ఎంఎల్‌ఏ లు మెజారిటీ ఇస్తాం అంటున్నారు.. మన డోర్నకల్ నియోజకవర్గం ఎక్కువ ఇవ్వాలన్నారు. మీరిచ్చిన మనో ధైర్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం మా వంతు కృషి చేస్తాం అని మంత్రి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మా రైతుల మనో ధైర్యం దెబ్బతీసే విధంగా మాట్లతున్నారని మంత్రి నాగేశ్వరరావు అన్నారు. అయినా సరే మొలకలు వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించాం. గతంలో 45 రోజుల్లో రైతులకు డబ్బులేశారు. మేము 4 రోజుల్లో వేస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇచ్చాం. దొడ్డు వడ్లు కు కూడా బోనస్ ఇస్తామని తెలియచేస్తున్న. మల్లన్నకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. మీరు ఎప్పటి లాగే గత ప్రభుత్వంను నిలదీసిట్లే తప్పు చేసిన ప్రభుత్వాన్ని నిలదీయాలని మల్లన్నను మంత్రి తుమ్మల కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామచందర్ నాయక్, ఎమ్మెల్సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు.

# ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు..



**తరంగాలు- మల్హర్ రావు**
ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో గురువారం ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్,అక్కల బాపు యాదవ్ మాట్లాడారు భారత దేశంలో బౌద్ధంను ముందుకు తీసుకుపోయినది సామ్రాట్ అశోకుడు అయితే ఆధునిక భారతంలో డాక్టర్ అంబేద్కర్ అని,ఆయన ఒక్క మాటతో 1956 విజయదశమి రోజున 5 లక్షల మందితో,మరునాడు మరో మూడు లక్షల మంది బౌద్ధంలోకి మారినారని చెప్పారు.భారత రాజ్యాంగం లోని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంను డాక్టర్ అంబేద్కర్ బౌద్ధం నుండే సేకరించినట్లు చెప్పడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.బౌద్ధం శాంతిని బోధిస్తుంది.బౌద్ధం అహింస ను బోధిస్తుంది అందుకే ప్రపంచానికే భారత దేశం శాంతిని చెబుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ప్రజాసంఘాల నాయకులు దయ్యం పోచయ్య, ఉమేష్ రాజయ్య పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# నిప్పుకు చెదలు పట్టిందా?

**-డాక్టర్ కోలాహలం రామ్ కిషోర్**



కాంగ్రెస్ తో సీపీఎం పొత్తులో ఉంది.అందువల్ల గత శాసన సభ ఎన్నికల్లోనూ,పార్లమెంట్ ఎన్నికల్లోనూ సీపీఎం కాంగ్రెసుకు మద్ధత్తు ప్రకటించింది. రానున్న నల్గొండ, వరంగల్, ఖమ్మం, గ్రాడ్యుయేట్ ఎంమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ తరపున చింతపండు మల్లన్న (అలియా తీన్మార్ మల్లన్న)ను కాంగ్రెస్ తమ పార్టీ అభ్యర్ధిగా నిర్ణయించింది. అతని గెలుపు కోసం మద్ధత్తు కోరుతూ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సీపీఎం పార్టీకి లేఖ రాయటంతో సీపీఎం పొత్తులో బాగంగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లనకు తమ సంపూర్ణ మద్ధత్తు తెలిపింది. ఇంత వరకు బానేవుంది.

**-గతంలో సీపీఎం నాయకులపై మల్లన్న ఆరోపణలు:**

౦అయితే 14 నెలల క్రితం తన క్యూ న్యూస్ టివి ఛానల్ లో తీన్మార్ మల్లన్న సీపీఎం పార్టీ అగ్రశ్రేణి నాయకులు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, ప్రొఫెసర్ నాగేశ్వర్ ల పై బహిరంగంగా అనేక అవినీతి ఆరోపణలు చేశారు.10టివి అమ్మకంలో అవినీతికి పాల్పడి వేలకోట్లు అక్రమంగా ఆ నాయకులు తిన్నారు.నాదెగ్గర ఆ అవినీతికి సంబంధిచిన అన్ని ఆధారాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.విచారణ సంస్థను ఏర్పాటు చేస్తే తాను చేసిన ఆరోపణలకు రుజువులు చూపుతానని ఆయన బహిరంగంగా టీవీలో ఛాలెంజ్ చేశారు. ఆ నాడు అనేక పత్రికల్లో ఈ వార్త ప్రచురింపబడి సంచలనం కలిగించింది. 10టివి స్థాపనలో వామ పక్ష మద్ధత్తుదార్లు అనేకులు షేర్లు కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా వామపక్ష అభిమానులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం) అభిమానులు ఉన్నారు. వారందరిలో ఈ వార్త సంచలనం కలిగించింది.షేర్లు కొనడంలో యూటీఎఫ్ అనేక మందిని ప్రోత్సహించింది.10టివి స్థాపనలో ప్రముఖ పాత్ర వహించింది. 10 టివిని కేసీఆర్ కాళ్ళ దెగ్గర తాకట్టు పెట్టారని. కాంట్రాక్టర్ రామేశ్వరావుకు 10టివిని అప్పగించి వేల కోట్ల రూపాయిలకు అక్రమంగా అమ్మేశారని ఆయన ఆరోపణలు గుప్పించారు.ఈ ఆరోపణలను సీపీఎం ఖండించింది. ఏ కారణలతో ఎవరికి ఎందుకు 10టివిని అమ్మవలసి వచ్చిందో ఇంతవరకు ప్రజలకు పూర్తివివరాలు, అసలు నిజాలు వెల్లడి కాలేదు. ఆ విషయంగత 14 నెలలుగా మరుగున పడింది. తిరిగి గ్రాడ్యుయేట్ ఎమ్మల్సీ ఎన్నికల సందర్భంగా సీపీఎం తీన్మార్ మల్లన్నకు మద్ధత్తు తెలపడంతో మరోసారి ఈ వివాదం వెలుగులోకి వచ్చింది. తీన్మార్ మల్లన్న గతంలో సీపీఎం కీలక నాయకులపై చేసిన బహిరంగ ఆరోపణలకు మీడియాలో క్షమాపణలు చెప్పలేదు. కనీసం తన ఆరోపణలను వెనుకకు తీసుకుంటున్నట్లు కూడా బహిరంగంగా ప్రకటించ లేదు.పైగా ఇంత వరకు తన యూట్యూబ్ ఛానల్ లో ఆయన చేసిన ఆరోపణల వీడియోను కూడా తొలగించ లేదు.అలాంటప్పుడు సీపీఎం ఏలా బేషర్తుగా తీన్మార్ మల్లన్నకు మదద్ధత్తు తెలుపుతుంది? అని ప్రొఫెసర్ నాగేశ్వర్ తన యాట్యూబ్ ఛానల్ లో తన ఆవేదనను వ్యక్తపరిచారు. తనపై అవినీతి ఆరోపణలు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని సాక్షాలు బయటపెట్టాలనీ ఆయన తీన్మార్ మల్లను డైరెక్ట్ గా ప్రశ్నించారు. తన వ్యక్తి గత ఇమేజీకి నష్టం కలిగేలా తీన్మార్ మల్లన్న చేసిన ఆరోపణలకు మద్ధత్తు ఇస్తున్న సీపీఎం కూడా తన నిజాయితీ పై వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. తీన్మార్ మల్లన్న వద్ద తనపై,సీపీఎం పార్టీ పై చేసిన అవినీతి ఆరోపణలకు సంబంధించిన సాక్షాధారాలను మీడియాకు బహిరంగపర్చాలనీ లేదా సీఎం రేవంత్ రెడ్డిని తన పై, ఇతర సీపీఎం ముఖ్య నాయకులపై విచారణ జరిపించమని కోరాలనీ, లేదా తాను తెలియక చేసిన ఆరోపణలను వెనెక్కు తీసుకుంటున్నట్లు బహిరంగంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజా జీవితంలో ఎంఎల్సీగా,రాజకీయ విశ్లేషకుడిగా, సుధీర్ఘకాలం యూనివర్సిటీ ప్రొఫెసర్ గా పనిచేసిన తనపై సాక్షాధారాలు లేకుండా ఆరోపణలు చేయటం తీన్మార్ మల్లన్నకు తగదనీ. తన తప్పు తెలుసుకొవాలనీ, తాను క్షమార్పణలు కోరటం లేదు కానీ కనీసం తాను అకారణంగా నిరాధార ఆరోపణలను చేసినందుకు తన మాటలను వెనక్కు తీసుకుంటున్నట్లు బహిరంగా ప్రజల ముందు ప్రకటించాలని అప్పుడే నాయకుడిగా ఆయన హుందాతనం పెరుగుతుందని ఆయన హితవు చెప్పారు. డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్. 9849328496

# రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) ఓలక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలి






**-జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**

**తరంగాలు-నల్లగొండ**

రైస్ మిల్లర్లు కస్టమ్ బిల్డింగ్ రైస్ సిఎంఆర్ లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఉదయాదిత్య భవన్ లో రైస్ మిల్లర్లతో 2023- 24 వానాకాలం, యాసంగి కష్టం మిల్లింగ్ రైస్ పై సమీక్షించారు. 2023- 24 వానకాలానికి సంబంధించిన సీఎంఆర్ ను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కాగా జిల్లాలో వానకాలంలో మిల్లర్లకు ప్రభుత్వం 3,22,754 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇవ్వగా, 216816 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ రూపంలో ఇవ్వాల్సి ఉంది. ఇందుకు గాను మిల్లర్లు లక్ష 4 వేల 451 మె. టన్నుల బియ్యం ఇచ్చారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కిన 1,16,365 మె.ట సీఎంఆర్ ను సైతం వెంటనే చెల్లించాలని, ఇందుకు గాను సీఎంఆర్ చెల్లించే విధానాన్ని వేగవంతం చేయాలని అన్నారు. కొందరు మిల్లర్లు 40 శాతం కన్నా తక్కువగా ఉన్నారని అలాంటివారు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతన చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.15 రోజుల్లో పురోగతి కనిపించాలని అన్నారు. సీఎంఆర్ విషయంలో మిల్లర్లు సీరియస్ గా ఉండాలని అన్నారు. 2023-24 యాసంగికి సంబంధించి ఇప్పటివరకు మిల్లర్లు 29812 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని, తక్కినది సైతం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మిల్లర్లను ఆదేశించారు. యాసంగి సిఎంఆర్ ను వేగవంతం చేయాలని ఆమె చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఎఫ్ సి ఐ జిల్లా మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్, ఎఫ్ సి ఐ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. మిల్లర్ల ప్రతినిధులు మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు సీఎంఆర్ డెలివరీని ఎక్కువ మొత్తంలో చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి 61వ జన్మదినం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు డ్రై ఫ్రూట్స్, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ

**-కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్**



**తరంగాలు-వలిగొండ,**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల ఆశాజ్యోతి ప్రియతమా నేత తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమా ఆటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 61వ జన్మదినం సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు డ్రై ఫ్రూట్స్, పండ్లు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ రేణుక గర్భిణీ స్త్రీలకు పండ్లు డ్రైఫ్రూట్స్ బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవి సైతం కూడా త్యాగం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలకు ఆపదలో అప్పన్న హస్తమిస్తూ ఆదుకున్న ఆపద్బాంధవుడు కోమటిరెడ్డి వెంకన్న అని, పేద ప్రజలు ఆపదలో ఉంటే తన కుటుంబ సభ్యులు ఆపదలో ఉన్న విధంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే తన ఆశయ సాధనగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందిన మహా నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని, ఆయన జన్మదినం పేద ప్రజల అభ్యున్నతికి భువనగిరి ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అందించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మంత్రిగా రానున్న రోజులలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించేలా, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి గారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, కైరంకొండ వెంకటేష్, వడ్చర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, బెండే లాల్ రాజ్, చల్లగురువుల రఘుబాబు, పిట్టల బాలరాజ్, మాటూరి బాలేశ్వర్, కాలియా స్వాతి, నాగరాజు, డాకురి ప్రకాష్, సోమ రవీందర్ రెడ్డి, బట్టు మహేందర్, బిక్షపతి, బర్రె ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

**-పిల్లలకు క్రికెట్ కిట్ అందించిన కొండూరు గాంధీ బాపు**
**-క్రీడల వల్ల శారీరకంగా, ఆరోగ్యకరంగా ఉంటారు**





**గంభీరావుపేట్- తరంగాలు**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామం రాజేశ్వరరావు నగర్ లో విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ కో - ఇంచార్జ్ కొండూరి గాంధీబాపు తన సొంత ఖర్చులతో క్రికెట్ కిట్ విద్యార్థులకు అందించారు. అనంతరం కొండూరు గాంధీ బాపు చేతుల మీదుగా క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించి పిల్లలతో పాటు సరదాగా కొంత సమయాన్ని కేటాయించారు. కొండూరు గాంధీ బాపు మాట్లాడుతూ.. పిల్లలు చదువులతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, ఖాళీ సమయాల్లో క్రికెట్, ఇతర క్రీడలు ఆడడం వల్ల పిల్లలు శారీరకంగా, ఆరోగ్యకరంగా ఉంటారని, విద్యార్థులకు ఎల్లవేళలా తోడు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న హరీష్ రావు



**జగిత్యాల- తరంగాలు**

బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి ,సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గురువారం ప్రసిద్ధ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ రావు కు స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.వారి వెంట చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

**-మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**



**తరంగాలు-గూడూరు**

గూడూరు మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోరుతూ మండల ముఖ్య నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంల మహబూబాబాద్ మాజీ శాసన సభ్యుడు బాణోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని, అందరూ కలిసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్, నూకల సురేందర్, ఆరే వీరన్న, నర్సింహ నాయక్, కటార్ సింగ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# నిద్ర నటిస్తున్న ఎన్నిక సంఘం- ప్రజాస్వామ్యానికి ముప్పు.

**- డాక్టర్ కోలాహలం రామ్ కిషోర్**



ఎన్నికల సంఘానికి పారదర్శకత లేకుండా అచేతనంగా ఉంది.బీజేపీ హయాంలో ఎన్నికల కమీషనర్ల నియామాకాలలో సుప్రీం కోర్టు ప్రధాన నాయమూర్తి కూడా సభ్యుడిగా ఉండే నిభంధనను మార్చివేసింది. కొత్త ప్రక్రియకు బాటలు వేసింది. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల సంఘం క్రియాశీలకంగా,నిష్పాక్షికంగా పని చేయటం లేదు.విపక్షలపై అతి చిన్న ఆరోపణలపై అత్యంత వేగంగా కఠిన నిర్ణయాలను తీసుకొనే ఈ సంఘం అధికార బీజేపీ నాయకులు శృతిమించి మతపరమైన ప్రకటనలు, ఉపన్యాసాలు చేస్తున్నా పట్టించుకోవటం లేదు ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర బీజేపీ నేతలు పదేపదే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు విపక్షాలు అనేక ఫిర్యాదులు లిఖితపూర్వకంగా చేస్తూన్నా ...ఎన్నికల కమిషన్ మౌనం పాటించడంపై ప్రజలలోనూ,విపక్షాల లోనూ తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. బీజేపీ నేతలు పలువురు ఎన్నికల కోడ్‌ను పదే పదే ఉల్లంఘిస్తున్న వీడియో,ఆడియో టేపులతో సహ ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లినా ఎన్నికల కమీషన్ కనీసంగా స్పందించి చర్యలు చేపట్టడం లేదని విపక్షాలు అదే పనిగా వాపోతున్నాయి. బీజేపీ నేతలు చెబుతున్న అసత్యాలు, కట్టు కథలు,కుల,మత విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి వాటి గురించి లేవనెత్తామని సీపీఎం నాయకుడు ఏచూరి తన లేఖలో గుర్తు చేశారు.అయినా దురదృష్టవశాత్తూ, వీటిల్లో ఏ ఒక్కదానిపైనా ఎన్నికల కమిషన్ స్పందించలేదని, దోషులను శిక్షించలేటం లేదని ఏచూరి పేర్కొన్నారు. ఈ రుగ్మతను మొగ్గలోనే తుంచేసేలా తక్షణమే దోషులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా ఎన్నికల కమీషన్ మౌనం వహించిందని ఏచూరి ఘూటుగా విమర్శించారు.ఎన్నికల కమీషన్ నిషక్రియను అలుసుగా తీసుకుని బీజేపీ నేతలు మరింతగా రెచ్చిపోతున్నారు. తాజాగా ఈ నెల 16న యుపిలోని బారాబంకీలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, "సమాజ్‌వాదీ, కాంగ్రెస్‌లు అధికారంలోకి వస్తే, తిరిగి రామాలయాన్ని బుల్డోజర్లతో ధ్వంసం చేస్తారని" నిర్లజ్జగా మాట్లాడారు. సర్నాలో ఈ నెల 17న ఎన్నికల ర్యాలీలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల్లో భాగమే ఇది. కేవలం ముస్లింలకు లబ్ధి చేకూరేలా మతం ప్రాతిపదికన వారు రిజర్వేషన్లు కల్పించాలని భావిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల కోటాలను దోచేసి, వాటిని ముస్లింలకు అందజేయాలని కాంగ్రెస్, ఆర్జేడీలు ప్రయత్నిస్తున్నాయి." అని నిరాధార ఆరోపణలు గుప్పించారు. సివాన్‌లోని రఘునాథ్‌పూర్‌లో ఎన్నికల సభలో ఈ నెల 18న అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ, ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే యూసీసీని తీసుకువచ్చి, ఇలా నాలుగుసార్లు పెండ్లిండ్లు చేసుకోవడానికి స్వస్తి చెబుతుందన్నారు. మదరసాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, ముల్లాలను ఉత్పత్తి చేసే దుకాణాలను కూడా మూసేస్తామని చెప్పారు. గతంలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏచూరి ఆ లేఖలో డిమాండ్ చేశారు. పైన పేర్కొన్న ఫిర్యాదులకు గానూ మోడీ, యోగి ఆదిత్యనాథ్, హేమంత బిశ్వశర్మలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పు చేసిన వారందరూ ఉన్నత పదవుల్లో వున్నారనే కారణాలతో నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడంలో ఎన్నికల కమిషన్ విఫలమైనట్లైతే, కమిషన్ నిష్పాక్షికత ప్రశ్నార్ధకంగా మారుతుందని, అవి భారతీయ ఎన్నికల విశ్వసనీయతను దెబ్బ తీస్తుందని ఏచూరి స్పష్టం చేశారు.ఇలా ఎన్నికల సంఘం నిద్ర నటిస్తే మన ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచ దేశాలముందు నవ్వులపాలవుతుంది.

## సరూర్నగర్ చెరువు లో నుండి వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి

**- గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్ధం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి**



ఎల్బీనగర్ తరంగాలు

సరూర్నాగర్ సర్కిల్ ఎంటమాలజీ విభాగం అధ్వర్యంలో సరూర్నాగర్ చెరువులో నుండి వ్యర్థాలను తొలిగించే పనులను ఎంటమాల్జీ సిబ్బంది అర్జున్ తో కలిసి గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ మాట్లాడుతూ సరూర్నగర్ చెరువులో నుండి తరుచు వ్యర్థాలను ఎంటమాలజి విభాగం వెంట వెంటనే తొలగించినా మళ్లీ చుట్టూ పక్కల ప్రజలు మరియు అక్కడి విధి వ్యాపారులు చెత్తను చెరువులో పారేయడం వలన విపరీతమైన చెత్త చెరువులో పేరుకుపోదుండి అన్ని అన్నారు. చెరువు చుట్టూ జాలి ఏర్పాటు చేసి చెత్తను చెరువు లో వేయకుండా కట్టడి చేయాలని అధికారుల దృష్టి కి తీసుకెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. చెరువులో వ్యర్థాలు ఎక్కువ కావడం వలన క్రింద ప్రాంతమైన గడ్డిఅన్నారం డివిజన్ వాసులు దోమల బెడద తో తీవ్రంగా ఇబ్బంది గురవుతున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా చెరువు సుందరీకరణ పనులాకు నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టి చుట్టూ పక్కన ఉన్న ప్రజలకు ఊరటకు కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి టి కాలనీ అధ్యక్షులు అశోక్, న్యూ గడ్డిఅన్నారం కాలనీ అధ్యక్షులు రఘు, బీజేపీ సీనియర్ నాయకులు చిలకూరి రామ్ రెడ్డి, బీజేపీ కార్యకర్తలు రఘునందన్ జోషి, గిరీష్ గౌడ్, శశాంక్ నాయుదు, టీంకు మరియు ఎంటమాలజీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-దబ్బుటి శేఖర్**



భువనగిరి తరంగాలుప్రతినిధి

సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దబ్బుటి శేఖర్ మాట్లాడుతూ వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు మే -27 సోమవారం రోజున జరుగుతున్న సందర్భంగా సమాజంలో అవగాహన ఉన్న వ్యక్తిని నిరుద్యోగుల సమస్యలపై పోరాడే అభ్యర్థిని ఎన్నుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ జిల్లాల పట్టభద్రులకు దబ్బుటి శేఖర్ పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

## గిరిజన బాల బాలికలకు శుభవార్త

కోదేరు -తరంగాలు

2024-25 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో 3,5,8వ తరగతిలో ప్రవేశాలకు అర్హులులైన గిరిజన బాల బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం.ఛత్రు తెలిపారు. మే 21నుంచి జూన్ 6 వరకు మహబూబ్ నగర్ కలెక్టరేట్ లోని గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం లో దరఖాస్తులు పొంది సమగ్ర వివరాలతో నిర్దేశిత దస్త్రాలు సమర్పించాలన్నారు.

## జగన్మోహన్ రెడ్డి సేవలు మరువలేనివి

**-ఏ ఎస్ ఐ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ**



జగిత్యాల ప్రతినిధి, తరంగాలు

రిటైర్డ్ ఏఆర్ ఏ ఎస్ ఐ జగన్మోహన్ రెడ్డి సేవలు మరువలేనివని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంకు చెందిన రిటర్డ్ ఏఎస్ఐ ముస్కు జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ జగన్మోహన్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందగా, గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ గార్డెన్లో జరిగిన 12వ రోజు కార్యక్రమంకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి ఆకస్మిక మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కాగా జగన్ మోహన్ రెడ్డి జగిత్యాల జిల్లాకు ఎస్పీలుగా పనిచేసిన ఇరువురు ఎస్పిలకు ఏ ఎస్ ఐ హోదాలో అంగరక్షకునిగా పనిచేశారు.

## ఈ వానాకాలం నుండే రైతులకు ఉచిత పంట బీమా పథకం అమలు

**-ఉచిత పంట బీమా పథకం పై నల్గొండ కలెక్టరేట్ లో అధికారులకు అవగాహన సదస్సు**







నల్లగొండ తరంగాలు ప్రతినిధి

నల్గొండ కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉచిత పంట బీమా పథకం పై అవగాహన సదస్సు జరిగింది. రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రైతులకు భరోసా కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (%వీఖీదీ%) పథకం లో భాగంగా ఈ వానకాలం పంట నుండే రైతులకు ఉచిత పంట బీమా పథకాన్ని అమలు చేయాలని, ఆ అమలకు సంబంధించిన విషయాలపై ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన సదస్సు జరిగింది. నల్గొండ జిల్లాలో వానాకాలంలో వరి, పత్తి, టమాట, కందులు పంటలకు... ఏసంగి లో వరి, వేరుశనగ పంటలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఉచిత పంట బీమా పథకం వర్తిస్తుంది. దీనికోసం రైతులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తాము వేసిన పంటలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకున్న పంటకు మాత్రమే ఇది వర్తిస్తుంది. రైతు ఒక పంట పండించి మరో పంట నమోదు చేసుకుంటే ఇది వర్తించదు.దురదృష్టవశాత్తు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినా, అడవి జంతువుల వల్ల పంట నష్టం జరిగినా ఈ బీమా వర్తిస్తుంది. ఉచిత పంట బీమా విధి విధానాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అవలంబించాల్సిన విషయాలపై ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనరేట్ హైదరాబాద్ కి చెందిన డిప్యూటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ బాబు, నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, ట్రైనర్ సుమన్ తో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారులతో టన్నెల్ వర్క్ పనులను పరిశీలించిన గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి



ఎల్బీనగర్ తరంగాలు ప్రతినిధి.

సరూర్‌నగర్ చెరువు నుండి శ్రీ కోదండరాం నగర్ కాలనీ హుస్సేన్ మటన్ షాప్ వరకు జరుగుతున్నటువంటి టన్నెల్ వర్క్ పనులను ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహ .తో కలిసి గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పర్యటించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఇంజనీర్ నాగరాజు టన్నెల్ వర్క్ పనులపై మ్యాప్ ద్వారా వివరంగా కార్పొరేటర్ కి మరియు కాలనీ వాసులకు తెలియజేశారు. జూన్ ఒకటో వారం వరకు టన్నెల్ వర్క్ పనులను పూర్తిచేసి ఎంత వర్షం వచ్చినా వర్షపు నీరు సాఫీగా వెళ్లేటట్టు చేస్తమాన్ని అన్నారు. కార్పొరేటర్ ప్రేమ్ మాట్లాడుతూ కురిసిన చిన్నపటి వర్షానికి గడ్డిఅన్నారం డివిజన్లోని న్యూగడ్డిఅన్నారం కాలనీ, పి టి కాలనీ, కమలానగర్ కాలనీ మొత్తం మురికినీలతో నిండిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలియజేశారు. అదేవిధంగా టన్నెల్ వర్క్ లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అసిస్టెంట్ కు ఇంజనీర్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి టి కాలనీ అధ్యక్షులు అశోక్, న్యూ గడ్డిఅన్నారం కాలనీ అధ్యక్షులు రఘు, బీజేపీ సీనియర్ నాయకులు చిలకూరి రామ్ రెడ్డి, బీజేపీ కార్యకర్తలు రఘునందన్ జోషి, గిరీష్ గౌడ్, శశాంక్ నాయుడు, టీంకు మరియు వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో అపారమైన మానవియత..!

**-జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి**
**-అవార్డు గ్రహీత చింత సుధీర్ కు ఘన సన్మానం**



జగిత్యాల ప్రతినిధి, తరంగాలు న్యూస్ :


రక్త దానం చేయడం,రక్త ధాతలతో చేయించడంలో అపారమైన మానవియత దాగి ఉందని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి అన్నారు. రక్త దానం చేయడం, చేయించడంతో పాటు కరోనా విపత్కర సమయంలో తన ఆటోనే అంబులెన్సుగా మార్చి 103 రోజులు కరోనా పేషేంట్లకు ఉచితంగా రవాణా సదుపాయం కల్పించడం తో పాటు, భోజన వసతి కల్పించిన జగిత్యాలకు చెందిన సామాజిక సేవకులు చింత సుధీర్ హైదరాబాద్ కు చెందిన సంస్థ ఇటీవల "మహా మయురా సేవా అవార్డ్" అందించిన సందర్భంగా గురువారం స్థానిక దేవిశ్రీ గార్డెన్లో జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు సుధీర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాణంతో ఒకరికి ప్రాణధానం చేసినట్లవుతుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్త దానం చేయడం ఆపదలో సాయం చేసినట్లేనని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొట్టమొదటి సారిగా ఒక సామాన్య వ్యక్తి 6 వేలకు పైగా రక్తదానాలు చేయించి తాను స్వయంగా 54 సార్లు రక్తదానం చేసి సుధీర్ సమాజంలో అదర్శంగా నిలిచాడని కిషన్ రెడ్డి కొనియాడారు. కృత్రిమంగా దొరకని రక్తాన్ని దానం చేయడమంటే వారు జీవితంలో రాణిస్తారనే దానికి సంకేతమన్నారు. ఉదారతతో రక్తదానం అభాగ్యులకు ప్రాణ దానం లాంటిదని చెబుతూ యువత రక్తదానం చేయడానికి చైతన్యం తీసుకువస్తున్నా సుధీర్ ను సన్మానించుకోవడం బాధ్యత అని కిషన్ రెడ్డి తెలిపారు. సుధీర్ తో కేకు కట్ చేయించగా పాత్రికేయులు శాలువలతో సన్మానించి జ్ఞపికను అందజేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు ద్యావర సంజీవరాజు, కళాశ్రీ గుండేటి రాజు, తిరునగరి శ్రీనివాస్,పెండెం మహేందర్, పిస్క సంపత్, కొంకటి మహేంద్ర నాథ్,ఆముద లింగారెడ్డి, చింత రోజా, తారక్ తదితరులు పాల్గొన్నారు.

# లవ్‌మీ సినిమాతో వస్తున్న వైష్ణవి చైతన్య



ఈమధ్య కాలంలో ఒక తెలుగమ్మాయికి మంచి పేరు వచ్చిందంటే ఆ అమ్మాయి ఒక్క వైష్ణవి చైతన్య అనే చెప్పాలి. 'అల వైకుంఠపురంలో' అల్లు అర్జున్‌కి చెల్లెలుగా నటించి 'వాళ్ళు నా చున్నీ ఎత్తుకెళ్లి పోయారురా' అంటూ అల్లు అర్జున్ తో అన్న ఆ సన్నివేశం అందరికీ గుర్తుంది. అదే వైష్ణవి చైతన్య గురించి అదే అల్లు అర్జున్ 'బేబీ' సినిమా విజయోత్సవ సభలో ఎంత గొప్పగా చెప్పారో కూడా అందరికీ తెలిసిన విషయమే. వైష్ణవి చైతన్య 'బేబీ' అనే సినిమాతో తెలుగు పరిశ్రమలో ఒక ప్రకంపనలు సృష్టించింది. ఎక్కడినుండో వచ్చి తెలుగురాని కథానాయికలు ఏలుతున్న ఈ సమయంలో అవకాశం ఇస్తే తెలుగు అమ్మాయి ఎంత చక్కటి ప్రతిభను కనబరుస్తుందో చేసి చూపించింది వైష్ణవి. 'బేబీ' సినిమాతో విమర్శకుల ప్రశంసలే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో యువతని కూడా ఇట్టే ఆకర్షించిన నటి వైష్ణవి చైతన్య. ఇప్పుడు 'లవ్ మీ' సినిమాకి ప్రత్యేక ఆకర్షణ వైష్ణవి చైతన్య అని మాత్రమే చెప్పాలి అని అంటున్నారు.'మే 25న విడుదలవబోతున్న 'లవ్ మీ' సినిమాలో అందరి దృష్టి ఇప్పుడు వైష్ణవిపైనే ఉన్నాయని తెలుస్తోంది. 'బేబీ' సినిమాతో ఒక సంచలనం సృష్టించిన వైష్ణవి, 'లవ్ మీ' లో ఎలాంటి పాత్ర చేస్తోంది, ఆమె ప్రతిభని తెలుగు ప్రేక్షకులకి మరోసారి చూపించే దిశగా ఆ పాత్ర ఉంటుందా అనే ఆసక్తితో ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో కథానాయకురాలిగా నటించటంతో పాటు, ఒక పాట కూడా పాడింది వైష్ణవి. లెజండరీ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఈ సినిమాకి సంగీతం సమకూరిస్తే, అయన సంగీత దర్శకత్వంలో వైష్ణవి పాట పాడటం ఇంకొక ఆసక్తికరమైన విషయం. ఈ సినిమాకి దర్శకుడు అరుణ్ భీమవరపు, ఛాయాగ్రహణం దేశంలో అత్యంత ప్రతిభావంతుడైన పీసీ శ్రీరామ్. ఇంతమంది పెద్ద పెద్ద సాంకేతిక నిపుణలతో పనిచేసే అవకాశం తన కెరీర్ ఆరంభంలోనే వైష్ణవికి రావటం నిజంగా ఆమె ప్రతిభకి తార్కాణం. ఆశిష్ రెడ్డి ఈ సినిమాలో కథానాయకుడు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# బాయ్ ఫ్రెండ్‌ను పరిచయం చేసిన బిగ్ బాస్ బ్యూటీ పునర్నవి..?



ఉయ్యాలా జంపాల సినిమా గుర్తుందా.? రాజ్ తరుణ్, అవికా గోర్ హీరో హీరోయిన్స్ గా నటించిన ఈ సినిమాలో హీరోయిన్ స్నేహితురాలిగా నటించింది ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మళ్లీ మళ్లీ ఇది రాని రోజు తోపాటు పలు సినిమాల్లో నటించింది ఈ చిన్నది.. వరుస సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ క్రేజ్ తోనే బిగ్ బాస్ లో ఛాన్స్ తెచ్చుకుంది. బిగ్ బాస్ గేమ్ షోలో తన ఆటతో అందంతో ఆకట్టుకుంది. ఇక బిగ్ బాస్ గేమ్ షోలో సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తో లవ్ ట్రాక్ తో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. హౌస్ లో ఈ ఇద్దరూ కలిసి తిరగడం.. పునర్నవి కోసం రాహుల్ పాటలు పాడటం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బిగ్ బాస్ తర్వాత పలు సినిమాల్లో నటించింది ఈ చిన్నది. ఆతర్వాత ఒకటి రెండు వెబ్ సిరీస్ లోనూ నటించింది పునర్నవి. ఇక ఈ అమ్మడు చదువుల కోసం విశేషాలకు వెళ్ళింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టీవ్ గా ఉండే పునర్నవి రెగ్యులర్ గా తన ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులకు టచ్ లో ఉంటుంది. విదేశాల్లో ఉంటూ నిత్యం తన ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకుంటున్న పునర్నవి.. తాజాగా ఓ ఫోటోను షేర్ చేసింది. పునర్నవి షేర్ చేసిన ఫొటోలో ఓ అబ్బాయితో కనిపించింది. ఓ అబ్బాయితో క్లోజ్ గా ఉన్న ఫోటోను షేర్ చేసి అతనికి బర్త్ డే విషెస్ తెలిపింది. ఇండియన్ రిజర్వేషన్ అనే విజింట్ ప్రదేశం దగ్గర ఓ అబ్బాయితో కలిసున్న ఫోటోను షేర్ చేసింది పునర్నవి. ఈ ఫొటోలో పునర్నవి, ఆ అబ్బాయి వెనక్కి తిరిగి కూర్చున్నారు. దాంతో ఆ అబ్బాయి ఎవరు అన్నది కనిపించండం లేదు. దాంతో అతను పునర్నవి బాయ్ ఫ్రెండ్ అని సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. అతను పునర్నవి బాయ్ ప్రెండ్ అని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవం ఎంత అన్నది తెలియాల్సి ఉంది. దీని పై పునర్నవి త్వరలోనే క్లారిటీ ఇస్తుందేమో చూడాలి.




# బేబీజాన్‌లో కేక పుట్టించిన కీర్తి సురేశ్

మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీజాన్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఈ భామ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.




# కాజల్ సత్యభామ సినిమా జూన్ 7కు వాయిదా

మే 31న సుమారు అరడజనుకు పైగా సినిమాలు విడుదలవుతాయయనుకుంటున్న సమయంలో అందులో ఒక్కో సినిమా వాయిదా పడుతూ వస్తోంది. సుధీర్ బాబు నటించిన 'హరోం హర' మే 31న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు ఆ సినిమా జూన్ 14న విడుదలవుతుంది. ఇప్పుడు ఇంకో సినిమా కూడా విడుదల వాయిదా వేశారు. కాజల్ అగర్వాల్ పోలీసు పాత్రలో నటించిన 'సత్యభామ' సినిమా కూడా విడుదల వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ జూన్ 7 అని అధికారికంగా ప్రకటించారు. మే 31న ఎక్కువ సినిమాలు విడుదలకి ఉండటంతో, అందరితోపాటుగా ఎందుకు పోటీ అని జూన్ 7 కి ఈ 'సత్యభామ' ని వాయిదా వేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ సినిమా ప్రీ విడుదల వేడుక మాత్రం యధావిధిగా జరుగుతుందని చెపుతున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రత్యేక అతిధిగా వచ్చి ఈ సినిమా ప్రీ విడుదల వేడుకలో పాల్గొంటారని చెప్పారు. 'భగవంత్ కేసరి' సినిమా విజయం తరువాత కాజల్ అగర్వాల్ చేస్తున్న సినిమా ఈ 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకుడు, నవీన్ చంద్ర ఒక ముఖ్యమైన పాత్రలో కనపడనున్నాడని తెలుస్తోంది. కాజల్ అగర్వాల్ ఇందులో ఒక పవర్ ఫుల్ పోలీసు పాత్రలో నటించింది. ఈ చిత్ర ప్రచారాలు విరివిగానే చేస్తున్నారు, కాజల్ ఈ సినిమాని తన వ్యక్తిగతంగా తీసుకొని మరీ ప్రచారాలు చేస్తున్నట్టుగా వినికిడి. 'మేజర్' లాంటి అద్భుతమైన సినిమాకి దర్శకత్వం వహించిన, శశికిరణ్ తిక్క ఈ సినిమాకి సమర్పకుడు, అలాగే కథనం కూడా అందిస్తున్నారు.



# దేవర ఫియర్ సాంగ్‌కు 50 మిలియన్లకుపైగా వ్యూస్

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ దేవర చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో వస్తోన్న ఈ మూవీ రెండు భాగాలుగా విడుదల కానుండగా.. దేవర పార్టు 1 అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా దేవర నుంచి ఇటీవలే ఫియర్ సాంగ్ ను లాంఛ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట నెట్టింట గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఫియర్ సాంగ్ యూట్యూబ్‌లో ఇప్పటిరకు 50 మిలియన్లకుపైగా వ్యూస్‌తో టాప్ వన్ ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న దేవర గ్లింప్స్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ భామకు దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్. దేవర పార్టు 1 డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ప్లిక్స్ దక్కించుకుంది. కాగా మేకర్స్ చాలా రోజుల క్రితం లాంఛ్ చేసిన దేవర ఒరిజినల్ సౌండ్ ట్రాక్ స్టన్నింగ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సెగలు పుట్టిస్తోంది. దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్,ౖ÷న్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీ రోల్స్ పోషిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**